సీమవార్త

రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 బుధవారం 4 నవంబర్ 2026

ఓట్ల లెక్కింపు పై నిఘా..!!

....ధర్మవరం బి.ఎస్.ఆర్ ఉన్నత పాఠశాల నందు మునిసిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రం పరిశీలన.

.... పాల్గొన్న... జిల్లా ఎన్నికల పరిశీలకులు పి.అరుణ్ బాబు.

ధర్మవరం,నవంబర్, 03: సీమ వార్త



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని బి.ఎస్.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు (ఎలక్షన్ అబ్సర్వర్) పి.అరుణ్ బాబు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, కౌంటింగ్ టేబుళ్ల అమరిక మరియు అభ్యర్థుల/ఏజెంట్ల ప్రాంగణాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని కౌంటింగ్ సిబ్బందికి ఆదేశించారు. లెక్కింపు కేంద్రంలో పాల్గొనే కౌంటింగ్ ఏజెంట్లు, అధికారులు, మీడియా ప్రతినిధులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, సమాచార కేంద్రం వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రం చుట్టూ బలమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహశీల్దార్ దేవరాజు,మున్సిపల్ అధికారులు, మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పరిటాల ఇలాఖా లో జన జాతర..!!

.....చివరి రోజు విస్తృతంగా సాగిన పరిటాల సునీత ఎన్నికల ప్రచారం

....జన జాతర మధ్య సాగిన ఎన్నికల ప్రచారం

....వైసీపీకి మరోసారి బుద్ధి చెప్పే సయమం ఆసన్నమైందన్న సునీత

.....రెండున్నరేళ్లుగా మేము చేసిన అభివృద్ధి చూడాలన్న ఎమ్మెల్యే సునీత

.....కూటమితోనే గ్రామాల ప్రగతి, సంక్షేమం సాధ్యమన్నది మరవద్దన్న సునీత





అనంతపురం నవంబర్ 3 సీమ వార్త.

రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం చివరి రోజు ముమ్మరంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజల నుంచి అనూహ్యమైన జనస్పందన, ఘన స్వాగతం లభించడంతో నియోజకవర్గమంతా టీడీపీ విజయం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చివరి రోజు ప్రచారంలో భాగంగా రామగిరి, అనంతపురం రూరల్ మండలాల్లో భారీ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రామగిరి మండలం, పేరూరు గ్రామంలో నిర్వహించిన భారీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. రామగిరి మండల జడ్పీటీసీ అభ్యర్థి బైనేని- మిగతా3లో

దుర్గం పై ఎగిరిన "పచ్చ" జెండా..!!

ఇది కూటమి ప్రభుత్వ అభివృద్ధికి ప్రజలిచ్చిన తీర్పు.

మున్సిపల్ ఎన్నికల్లో అపూర్వ విజయం....-ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం: నవంబర్ 3 సీమ వార్త.

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అపూర్వ విజయాన్ని అందించారని, ఈ విజయం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిదర్శనమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మి 11,576 ఓట్లతో విజయం సాధించడంతో పాటు మొత్తం 32 వార్డుల్లో 28 స్థానాలను - మిగతా3లో



రాయల్ కోటలో... త్రివేంద్రాభిషేకం..!!

..... అభివృద్ధికి పట్టం... మున్సిపాలిటీల ఫలితం.

.....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

.....జగన్ కు ప్రజలు మడతపెట్టేశారు.

.....అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు జైకొట్టారు.

....పెనుకొండ మున్సిపాల్టీ మాదిరిగా పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తాం : మంత్రి సవిత.

..... పెనుకొండ భారీ ర్యాలీ....గెలిపొందిన చైర్మన్, కౌన్సెలర్లకు మంత్రి సవిత సత్కారం

పెనుకొండ నవంబర్ 3 సీమ వార్త.

పెనుకొండ మున్సిపాల్టీ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి పట్టం కడుతూ, కూటమి అభ్యర్థులకు ఓట్లేశారని, చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్ ను మడత పెట్టి పక్కన పడేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలని తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లోనూ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ - మిగతా3లో







పులివెందులలో వైసీపీకి షాక్







- సత్తా చాటిన కూటమి అభ్యర్థులు
- కేవలం మూడు చోట్లకే పరిమితమైన వైసీపీ
- జగన్, అవినాష్ రెడ్డి లకు ఝలక్ ఇచ్చిన బీటెక్ రవి

పులివెందుల నవంబర్ 3 (సీమ వార్త): పు





లివెందుల పొరపూరులో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. 40 వార్డులు ఉన్న పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో కేవలం మూడు చోట్ల మాత్రమే వైసిపి అభ్యర్థులు గెలుపొందారు. 34 చోట్ల టిడిపి, రెండు చోట్ల బీజేపీ, ఒకచోట జనసేన అభ్యర్థులు సుమాయాసంగా గెలుపొందారు. ఈ ఎన్నికలలో వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు టిడిపి ఇన్చార్జ్ ఝలక్ ఇచ్చారు. సుమారు పాతికేళ్ల తర్వాత టిడిపి జెండా ఎగరడం కూటమి శ్రేణులు నూతన ఉత్సాహాన్ని నింపింది..



కూటమి తరపున పోటీ చేసిన చైర్ పర్సన్ గీత కుమారి భర్త దూకుట్ల మధుసూదన్ రెడ్డి, సాయి కిషోర్, మరి కొంతమంది అభ్యర్థులు అలవోకగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో వైయస్ మనోహర్ రెడ్డి, ఝాన్సీ, వరప్రసాద్ లు మాత్రమే కౌన్సిలర్లుగా విజయం సాధించారు పులివెందుల గడ్డపై విరిసిన కమలం పులివెందుల గడ్డపై కమలం విరిసింది. మిత్రపక్షంలో పుత్తుగా బరిలో దిగిన ఇరువురు అభ్యర్థులు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు. వీరిలో 19వ వార్డు నుంచి కేతిరెడ్డి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికగాక, పదవ వార్డు నుంచి విజయలక్ష్మి విజయం సాధించారు. బోణి కొట్టిన జనసేన పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో జనసేన తరపున పోటీ చేసిన ఆలూరు సుభాషిని విజయం సాధించారు. దీంతో మొట్టమొదటిసారిగా జనసేన బోణి కొట్టింది. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి సుపరిపాలన అందించాలని మున్సిపల్ కొత్త పాలకవర్గానికి పులివెందుల ప్రజానీకం విజ్ఞప్తి చేస్తుంది.

మద్యం, డబ్బుల పంపిణీపై కొందరు అభ్యర్థుల దృష్టి!

మద్యం ప్రియుల ఓట్లపైనే కొందరి ఆశలు..

పవిత్రమైన ఓటు హక్కు, లక్ష్యానికి తూట్లు!

చెన్నేకొత్తపల్లి మండల ప్రజల విమర్శలు.

చెన్నేకొత్తపల్లి (లేపాక్షి టైమ్స్):స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొందరు అభ్యర్థులు ప్రజల ఆదరణ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారాలపై దృష్టి సారించాల్సింది పోయి, ఓటర్లకు మద్యం, డబ్బులు పంపిణీ చేసి ఓట్లు రాబట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నారనే విమర్శలు చెన్నేకొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా మద్యం ప్రియుల ఓట్లపైనే ఆధారపడి గెలుపు సాధించాలనే ధోరణి కొందరు పోటీలో ఉన్న అభ్యర్థుల్లో కనిపిస్తోందనే చర్చ కూడా మండలంలోని గ్రామాలలో సాగుతోందని మండల ప్రజలు చర్చించి కుంటు విమర్శిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ప్రజల భవిష్యత్తును, గ్రామాల అభివృద్ధిని నిర్ణయించే ఈ పవిత్రమైన ఓటు హక్కును మద్యం సీసాలు, నగదు ప్రలోభాలతో కొనుగోలు చేయాలని కొందరు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నట్లు విమర్శలు ప్రజలు ద్వారా వినిపిస్తున్నాయి. ఓటర్లకు మద్యం, డబ్బులు పంపిణీ చేసి ఓట్లు రాబట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మద్యం ప్రియుల ఓట్లపైనే ఆధారపడి గెలుపు సాధించాలనే ధోరణి కొందరు పోటీలో ఉన్న అభ్యర్థుల్లో కనిపిస్తోందనే చర్చ స్థానికంగా సాగుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ప్రజల భవిష్యత్తును, గ్రామాల అభివృద్ధిని



నిర్ణయించే ఈ పవిత్రమైన ఓటు హక్కును మద్యం సీసాలు, నగదు ప్రలోభాలతో కొనుగోలు చేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా మారుతుందని విద్యా వంతులు, జ్ఞాన వంతులు, సామాజిక సంస్కరణ వాదులు, మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే సమయంలో కులం, మతం, డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా అభ్యర్థుల వ్యక్తిత్వం, నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం, అభివృద్ధి ఆలోచనలను పరిశీలించి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉందని, ఒక్కరోజు మద్యం, డబ్బుల ప్రలోభాలకు ఓటును అమ్ముకుంటే ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఓటు అమ్ముకునేది కాదు.. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యావంతులు,



సూచిస్తున్నారు. ఓట్లను డబ్బులకు,మద్యానికి కొనుక్కునేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా మారుతుందని చెన్నేకొత్తపల్లి మండల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే సమయంలో కులం, మతం, డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా అభ్యర్థుల వ్యక్తిత్వం, నిబద్ధత, ప్రజాసేవా దృక్ప తొ అభివృద్ధి ఆలోచనలను పరిశీలించి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది.ఒక్కరోజు మద్యం, డబ్బుల ప్రలోభాలకు ఓటును అమ్ముకుంటే ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై అధికారులు, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఓటు అమ్ముకునేది కాదు.. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రజాస్వామ్యవాదులు సూచిస్తున్నారు.

పుట్టపర్తి పురపాలకలో జనసేన విజయదుందుభి...చైర్మన్ పీఠం కైవసం

1577 ఓట్ల భారీ మెజార్టీతో మేకల ఈశ్వరయ్య ఘన విజయం

మొత్తం 28 వార్డుల్లో టీడీపీ 22, జనసేన 1, వైకాపా 5 స్థానాల్లో విజయం

కూటమి హవాలో కొట్టుకుపోయిన వైసీపీ...సంబరాల్లో జనసైనికులు

పుట్టపర్తి, నవంబర్ 03 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పురపాలక పీఠాన్ని జనసేన కైవసం చేసుకుంది. పుట్టపర్తి పురపాలక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ప్రభంజనం సృష్టించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జనసేన నేత మేకల ఈశ్వరయ్య తన సమీప ప్రత్యర్థిపై 1577 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. పట్టణంలోని చిన్నపల్లి హైస్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మంగళవారం ఉదయం నుంచి ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. తొలి రౌండ్ నుంచే కూటమి అభ్యర్థులు ఆధిక్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 28 వార్డులకు గానూ ఫలితాలు వెలువడగా కూటమి 23 స్థానాలను కైవసం చేసుకుంది. అందులో తెలుగుదేశం పార్టీ 22 వార్డుల్లో, జనసేన 1 వార్డులో విజయం సాధించగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం 5 స్థానాలకే పరిమితమైంది. అనంతరం విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ మేకల ఈశ్వర్ మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపించిన పుట్టపర్తి పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపునకు సహకరించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, జనసేన నాయకులు తొట్ల గంగాధర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, పుట్టపర్తిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఫలితాల అనంతరం పట్టణంలో జనసేన, టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీలు, సంబరాలు





నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగిసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కీలక పాత్ర పోషించింది. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యం రావు నేతృత్వంలో సీఐలు, ఎస్సైలు, తదితర పోలీసు సిబ్బంది కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పోలీసుల విధి నిర్వహణ పట్ల స్థానిక ప్రజలు, వివిధ వర్గాల ప్రజలు ప్రశంసలు కురిపించారు.

డి.హీరేహాల్ మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార జోరు

...స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తల ప్రచారం





డి.హీరేహాల్, నవంబర్ 3 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డి.హీరేహాల్ మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. స్థానిక సమస్యలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు తమ ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థుల తరఫున మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. ప్రచార కార్యక్రమంతో మండల కేంద్రంలో రాజకీయ సందడి నెలకొంది. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు శంకరప్ప, సింగాడి మంజునాథ్, రాజప్ప, మాజీ ఎంపీటీసీ లోకేష్, వన్నూరుస్వామి, మాజీ ఎంపీటీసీ సూజీ మహేష్, సిమెంట్ వన్నూరప్పతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ తరపున సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి విస్తృత ప్రచారం



సోమందేపల్లి నవంబర్ 3 సీమ వార్త సోమందేపల్లి దుర్గా నగర్ లో మంగళవారం టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి సాయిలీల లవ్లీ తరపున సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి ఇంటింటి ప్రచారం చేపట్టారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి జడ్పిటిసి జయంతి సిద్ద లింగప్ప, ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్, 14 మంది ఎంపీటీసీల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. శివ శంకర్ యాదవ్, మైలర్ యాదవ్, జయరాం, అనిల్, పల్లా నరసింహ, నాగరాజు యాదవ్, ఈశ్వర్ , గంగరత్నమ్మ తదితరులు ఉన్నారు.

చల్లాపల్లిలో ఎంపీటీసీ అభ్యర్థి సుభాషిణి విస్తృత ప్రచారం

-- అభివృద్ధి చూసి ఓటు వేయండి.. రామకృష్ణ



సోమందేపల్లి నవంబర్ 3 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని చల్లాపల్లి గ్రామంలో తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి సుభాషిణి నరసింహా మూర్తి ముమ్మర ప్రచారం చేశారు. జడ్పిటిసి అభ్యర్థి జయంతి సిద్ధ లింగప్ప, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మంత్రి సవితమ్మ చేసిన అభివృద్ధిని చూడండి భవిష్యత్ కు నాంది పలకండని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చల్లాపల్లి రామకృష్ణ, సంజీవరెడ్డి, నారాయణప్ప, డీలర్ నాగరాజు, సుజాతమ్మ, హరీష్, వెంకటేశులు, హనుమంతరాయుడు, మారుతి, మారుతి, క్రిష్టప్ప, అనిత,సంజీవమ్మ, హనుమంతు, ఆంజనేయులు, గంగరాజు, శివన్న, సంజయ్ కుమార్, క్రిష్టప్ప, గంగాధర, భాస్కర్, హనుమంతు ప్రచారంలో ఉన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థి విజయం.

43వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి చింతా లక్ష్మీనారాయణ గెలుపు.



ధర్మవరం మున్సిపల్ ఎన్నికలలో 43వ వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన చింతా లక్ష్మీనారాయణ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నన్ను నమ్మి ఎన్నికలలో నా మీద నమ్మకంతో ఓటు వేసిన వార్డు ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, వార్డు అభివృద్ధికై అపర్నిశలు కష్టపడి పనిచేస్తానని వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం చేస్తానని తెలిపారు.

భారీ మెజార్టీతో గెలిచిన మున్సిపల్ జనసేన చైర్మన్ అభ్యర్థి శారదా రాధాకృష్ణ





మడకశిర నవంబర్ 3 సీమ వార్త పట్టణంలో జూనియర్ కళాశాల భవనంలో మంగళవారం జరిగిన మున్సిపల్ చైర్మన్ కౌంటింగ్ కార్యక్రమంలో గుండుమల శారద రాధాకృష్ణ భారీ మెజార్టీ సాధించారు. ఉదయం నుండి జరిగిన కౌన్సిల్ కౌంటింగ్ లో 23 మంది కూటమి అభ్యర్థులు గెలుపొందగా చివరగా జనసేన చైర్మన్ అభ్యర్థి గుండుమల శారద రాధాకృష్ణ 3914 ఓట్ల మెజార్టీ సాధించి భారీ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజావ్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీర్వాదంతో ఈ విజయం సాధించడం జరిగిందని చైర్మన్ అభ్యర్థి గుండుమల శారద తెలిపారు. ప్రజా విజయానికి ఈ విజయానికి అంకితం చేస్తున్నట్లు చైర్మన్ శారద రాధాకృష్ణ తెలిపారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం

ప్రజలను ఓట్లు అడిగే అర్హత కూటమి నాయకులకు లేదు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, జడ్పిటిసి అభ్యర్థి కాంతరాజు

అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త మండల కేంద్రమైన అమరాపురంలో బస్టాండ్ నందు వైయస్సార్సీపి బహిరంగ సమావేశాన్ని బైక్ ర్యాలీ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వాగేష్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో ఏ మండల కేంద్రంలో నిర్మించలేని విధంగా దాదాపు 35 ఎకరాల్లో 1200 ఇండ్లను నిర్మించి పెద్ద ఇందిరమ్మ కాలనీ నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆశీస్సులే కారణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు ఏండ్లు గడిచిన అమరాపురం పంచాయతీని ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని టిడిపి నాయకులను ఆయన ప్రశ్నించారు. గతంలో నిర్వహించిన ప్రతి ఎన్నికల్లోను వైకాపా అభ్యర్థులను బలపరిచి భారీ మెజార్టీ ఇచ్చారని అదేవిధంగా5న జరిగే ఎన్నికల్లో జడ్పిటిసి హలుకూరు కాంతరాజును, ఎంపీటీసీ అభ్యర్థులు గాదిరప్ప, తిప్పేస్వామి లను అత్యధిక మెజారిటీలో గెలిపించాలని అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీలను గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ తనను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విమర్శించడం పట్ల స్పందిస్తూ బెంగుళూరు లో కష్టార్జితంతో సంపాదించిన డబ్బులతో దాదాపు ఇరవై ఒక్క సంవత్సరం నుండి కష్టమని వచ్చే ప్రజలకు చేతనైన సహాయం చేశానని, నేను ఎప్పటికీ వలస పక్షిని కానని వలస పక్షి ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు పేదల కష్టం తెలుసని అందుకే బైక్ ర్యాలీకి దాదాపు వేలాదిమంది వైకాపా





నాయకులు కార్యకర్తలు తరలివచ్చారని ఆయన పేర్కొన్నారు. కేవలం భూమి పూజలకే మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పరిమితమైనయని అదే విధంగా ఈ ప్రాంత రైతులను ఆదుకోవడానికి కృష్ణ జలాలను చెరువులకు తీసుకొస్తామని చెప్పి ఇప్పటికీ ఉత్తుత్తి హామీగానే మిగిల్చిన మీరు ప్రజలను ఓట్లు అడిగే అర్హత మీకు లేదన్నారు. అమరాపురం జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తండ్రి బాటలో నడుస్తున్న జగన్ అభిమానులుగా మీరు అందిస్తున్న అభిమానం ఎప్పటికీ తీర్చలేనిది అన్నారు. కాంతరాజు తనయుడు యువ నాయకుడు ఆకాష్ గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి చేసిన సేవలను గుర్తించి మీ పవిత్రమైన ఓటు ద్వారా ఆయననుఆశీర్వదించాలని కోరారు. ఏ కష్టం వచ్చినా మా తండ్రి మీకు అండగా ఉంటాడని ఈ సందర్భంగా ఆయన సమావేశంలో ప్రసంగించారు. ఇంటింటికి వెళ్లి అమరాపురం పట్టణంలో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా తన తండ్రి సేవలను గుర్తు చేశారని ఆయన తెలిపారు.సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి నారాయణగౌడ, హనుమంతురాయ, వైకాపా నియోజకవర్గ ఉపాధ్యాయ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రంజిత్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు గురించి ప్రజలకు వివరించారు. అధికారులను అడ్డుపెట్టుకుని ఎన్ని రోజులు అక్రమాలు చేస్తారని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు.అందువల్ల ప్రస్తుతం జరుగుతున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీకి ఒక ఓటు జడ్పిటిసి అభ్యర్థి అయిన కాంతరాజుకు ఒక్క ఓటు రెండును ఫ్యాన్ గుర్తులకు వేసి 16 మంది ఎంపీటీసీ అభ్యర్థులను జడ్పిటిసి అభ్యర్థి అయిన కాంత రాజును అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విన్నవించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ సార్వత్రికల ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను గాలికి వదిలేసినటువంటి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఈరోజు ఈ ప్రాంత రైతులకు నోట్లో మట్టి కొట్టినట్లే అని ఆయన నిలదీశారు. ఎన్నికలు అయిన తర్వాత హంద్రీనీవా కాలువ ద్వారా అమరాపురం చెరువుకు కృష్ణమ్మ జలాలు నింపుతామని హామీ ఇచ్చి గాలికి వదిలేసినటువంటి ఘనత ఎమ్మెస్ రాజు అని ఆయన గుర్తు చేశారు. సోమవారం రోజు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చినటువంటి స్థానిక శాసనసభ్యులు 2028 సంక్రాంతికి అమరాపురం చెరువుకు కృష్ణమ్మ జలాలు నింపుతామని హామీ ఇవ్వడం హాస్యస్పందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వెయ్యి అడుగులు బోర్లు వేసిన నీళ్లు దొరకడం కష్టంగా ఉంది,ఈ సమయంలో కృష్ణమ్మ జలాలను రైతులకు అందజేస్తే ఊరాటంగా ఉంటుంది.ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు కల్లిబొల్లి మాటలు మానేసి రైతులను ఆదుకునే అమరాపురం మండలం జడ్పిటిసి ఆయన తనకు అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి మండల పరిధిలో ఉన్నటువంటి 16 మంది ఎంపీటీసీ అభ్యర్థులను అలాగే జడ్పిటిసి అభ్యర్థి అయిన నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు మహిళలు ఆదిక్య సంఖ్యలో పాల్గొన్నారు.

పులివెందుల గడ్డపై ఎగిరిన టీడీపీ జెండా!

-పురపీఠంపై తూగుట్ల గీతాకుమారి

- కూటమి అభ్యర్థుల హవా

-40 వార్డుల్లో 34 టీడీపీ, 3 వైసీపీ, 2 బీజేపీ, ఒకచోట జనసేన విజయం



పులివెందుల, నవంబర్ 3 (సీమ వార్త): కడప జిల్లా పులివెందులలో దశాబ్దాలుగా వైసీపీకి కంచుకోటగా ఉన్న పులివెందుల మున్సిపాలిటీలో తొలిసారిగా టీడీపీ జెండా ఎగిరింది. మున్సిపల్ చైర్పర్సన్గా కూటమి అభ్యర్థి తూగుట్ల గీతాకుమారి ఘనవిజయం సాధించారు. దీంతో టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి చిరకాల వాంఛ నెరవేరింది. మొత్తం 40 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సత్తా చాటారు. టీడీపీ 34 వార్డుల్లో, వైసీపీ మూడు వార్డుల్లో, బీజేపీ రెండు వార్డుల్లో, జనసేన ఒక వార్డులో విజయం సాధించాయి. చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గీతాకుమారి తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలపై సుమారు 13875 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పాతికేళ్ల తర్వాత పులివెందుల మున్సిపాలిటీపై కూటమి పట్టు సాధించడం టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. బీటెక్ రవి నాయకత్వంలో కూటమి నేతలు, కార్యకర్తలు సాగించిన సమష్టి పోరాటం విజయవంతమైంది. ఒకప్పుడు వైసీపీకి తిరుగులేని రాజకీయ అడ్డాగా పేరొందిన పులివెందులలో వచ్చిన ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. రాజకీయంగా చారిత్రక విజయాన్ని అందుకున్న కూటమికి ఇప్పుడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మరింత పెరిగింది. పులివెందుల పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో కొత్త పాలకవర్గం ఏ మేరకు ముందడుగు వేస్తుందో వేచి చూడాలి. కాగా, 6 వార్డు నుంచి పార్నపల్లి ఝాన్సీ, 15వ వార్డు నుంచి మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ 346 ఓట్లతో మెజార్టీ సాధించారు, 21వ వార్డులో వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి 346 అలాగే 33 వ వార్డు నుంచి చైర్పర్సన్ గీత కుమారి భర్త దూకుట్ల మధుసూదన్ రెడ్డి 593 ఓట్లతో విజయం సాధించారు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న వైకాపా నాయకులు జడ్పిటిసి అభ్యర్థి కాంతరాజు, వాగేష్



అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త మండలంలోని హనుమంతనపల్లి గ్రామం నుండి ఆలదపల్లి, శివరం, హేమావతి, నిద్రగట్ట, అగ్రహారం, వలస, అమరాపురం గ్రామాలలో భారీ బైక్ ర్యాలీని మంగళవారం అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వైకాపా ఎంపీటీసీలకు మరియు అమరాపురం మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజుల ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది వైకాపా నాయకులు కార్యకర్తలు బైకుల్లో ర్యాలీ నందు పాల్గొన్నారు. ఇందులో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర కార్యదర్శి గౌడనకుంటా రంజిత్ కుమార్, మాజీ ఎంపీటీసీలు హనుమంతరాయ, నారాయణ గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యాయ వైకాపా అధ్యక్షుడు ఆలదపల్లి కృష్ణమూర్తి, బూత్ మేనేజర్ రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ డీలర్ రంగనాథ్, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, చిత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న వైకాపా నాయకులు జడ్పిటిసి అభ్యర్థి కాంతరాజు, వాగేష్



అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త మండలంలోని హనుమంతనపల్లి గ్రామం నుండి ఆలదపల్లి, శివరం, హేమావతి, నిద్రగట్ట, అగ్రహారం, వలస, అమరాపురం గ్రామాలలో భారీ బైక్ ర్యాలీని మంగళవారం అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వైకాపా ఎంపీటీసీలకు మరియు అమరాపురం మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజుల ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది వైకాపా నాయకులు కార్యకర్తలు బైకుల్లో ర్యాలీ నందు పాల్గొన్నారు. ఇందులో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర కార్యదర్శి గౌడనకుంటా రంజిత్ కుమార్, మాజీ ఎంపీటీసీలు హనుమంతరాయ, నారాయణ గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యాయ వైకాపా అధ్యక్షుడు ఆలదపల్లి కృష్ణమూర్తి, బూత్ మేనేజర్ రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ డీలర్ రంగనాథ్, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, చిత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి .

ఎంపీ బి కే పార్థసారథి



మదకశిర నవంబర్ 3 సీమ వార్త నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హరేసముద్రం పంచాయతీలో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండుమల చంద్రప్ప ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అనితమ్మ కర్రీ అన్న ను, మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని దారిలోని భాగంగానే భవిష్యత్తులో అభివృద్ధి జరగాలంటే అది కూటమితోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు వడ్డే రఘురాం, మాజీ సర్పంచ్ భీమన్న, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారుల పేర్లతో ఆన్‌లైన్ మోసాలు.. అపరిచితుల నగదు అభ్యర్థనలపై జాగ్రత్త



కడప, నవంబర్ 3, (సీమవార్త): ప్రభుత్వ అధికారులు, ఉన్నతాధికారుల పేర్లను అడ్డుపెట్టుకుని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను మోసగించి డబ్బులు వసూలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇటువంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరించారు. తన పేరును ఉపయోగించుకుంటూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాలు సృష్టించి, వాటి ద్వారా ప్రజలకు సందేశాలు పంపుతూ నగదు కోరుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా తన పేరుతో వాట్సాప్ బిజినెస్ ఖాతా ఏర్పాటు చేసి, డబ్బులు పంపాలని అభ్యర్థిస్తున్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. అధికారుల పేర్లు, ఫొటోలు, హోదాలను ఉపయోగించుకుని ప్రజల్లో నమ్మకం కలిగించడం, ఆ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా మోసగించడం సైబర్ నేరగాళ్ల వ్యూహమని తెలిపారు. ఇలాంటి నకిలీ ఖాతాల నుంచి వచ్చే సందేశాలను చూసి ఎవరూ ఆందోళన చెందవద్దని, అత్యవసరంగా డబ్బులు పంపాలని కోరినా ఏమాత్రం స్పందించవద్దని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి సందేశం నిజమైనదని నమ్మకూడదని, ముఖ్యంగా ఉన్నతాధికారుల పేరుతో వచ్చే నగదు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అనుమానాస్పద ఖాతాల నుంచి సందేశాలు అందినప్పుడు వాటికి సమాధానం ఇవ్వకుండా, ఎలాంటి నగదు బదిలీ చేయకుండా సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కార్యకలాపాలను పరిశీలిస్తోందని తెలిపారు. నకిలీ ఖాతాలు సృష్టించి అధికారుల పేర్లతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నించే వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం



23 కి 23 స్థానాల్లో క్లీన్‌స్వీప్.. అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మున్సిపల్ జనసేన చైర్మన్ గుండుమల శారద రాధాకృష్ణ గెలిచాం.. గర్వంతో కాదు, అభివృద్ధి బాధ్యతతో ముందుకు వెళ్దాం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అదేవిధంగా, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ.. 'ప్రమాణ స్వీకారానికి ముందే డోర్-టు-డోర్ వెళ్లి ప్రజల సమస్యలు తీర్చాలి' అని అన్నారు.మడకశిర నవంబర్ 3 సీమ వార్త మున్సిపల్ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 23 స్థానాల్లోనూ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు ఘన విజయం సాధించి క్లీన్‌స్వీప్ చేయడంతో కూటమి శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా, మున్సిపల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గుండుమల శారద రాధాకృష్ణ అత్యధిక మెజారిటీతో ప్రత్యర్థులపై ఘనవిజయం సాధించారు. ఈ అపూర్వ విజయం పట్ల నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. విజయోత్సవ ర్యాలీ భారీ ర్యాలీ: కౌంటింగ్ కేంద్రం నుంచి క్యాంప్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలం నడుమ అట్టహాసంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రముఖుల భాగస్వామ్యం: ఈ విజయోత్సవ ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు. సంబరాలు: అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన కూటమి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రజల తీర్పును తక్కువ చేసి మాట్లాడిన వారికి, అధికారాన్ని అడ్డంపెట్టి అరాచకాలు సృష్టిద్దామని చూసిన వారికి ఈ 23 స్థానాల గెలుపు చెంపపెట్టు లాంటిది! ఇది కేవలం మున్సిపల్ గెలుపు కాదు... ప్రజాస్వామ్యంలో నిబద్ధతకు, సంక్షేమానికి ప్రజలు గుద్దిన గుండుసూది లాంటి తీర్పు. మా కూటమి గెలుపును చూసైనా మీ పద్ధతి మార్చుకోండి... లేదంటే ప్రజాగ్రహానికి మీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం అన్నారు.ం


46వ వార్డులో బీజేపీ అభ్యర్థి జింకా భారతి విజయభేరి

987 ఓట్ల భారీ మెజారిటీతో కౌన్సిలర్ గా ఎన్నిక



ధర్మవరం రూరల్ నవంబర్ 3 సీమ వార్త : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసింది. పట్టణంలోని 46 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన బిజెపి ప్రతినిధి శ్రీమతి జింక భారతి 987 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో రౌండ్ రౌండ్ కి స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ ఆమె తన ప్రత్యర్థి పై భారీ విజయాన్ని నమోదు చేశారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన వెంటనే బిజెపి నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రిటర్నింగ్ అధికారి చేతులమీదుగా జింకా భారతి గెలుపు పత్రాన్ని అందుకున్నారు. కొత్తపేట ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తూ ప్రజలకు మిఠాయిలు పంచి పెడుతూ సంబరాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.ఈ విజయానంతరం జింక భారతి మరియు జింక చంద్రశేఖర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ఓటర్లకు రాత్రింబవళ్లు శ్రమించిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఉన్న డ్రైనేజీ త్రాగునీరు రోడ్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ 46వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి మోర్చా పట్టణ అధ్యక్షులు మహేశ్ ప్రజాపతి, రామకృష్ణ, ఈశ్వర్ నాయక్, వెంకటేష్ పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

9వ వార్డులో యువనేత దూకుడు - 947 మెజారిటీతో కొట్టె విజయ్ కుమార్ సంచలన విజయం



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డులో టీడీపీ యువ నాయకుడు కొట్టె విజయ్ కుమార్ సంచలన విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. మొత్తం 1,369 ఓట్లు పోలైన ఈ వార్డులో విజయ్ కుమార్ ఏకంగా 1,137 ఓట్లు అంటే 83% ఓట్లు కొల్లగొట్టారు. వైసీపీ అభ్యర్థి సిద్ధపురం కుమార్ 190 ఓట్లకే పరిమితమయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మచ్చా లక్ష్మీదేవికి 42 ఓట్లు వచ్చాయి. దీంతో 947 ఓట్ల భారీ మెజారిటీతో విజయ్ కుమార్ గెలుపొందారు. ఇది మున్సిపాలిటీ మొత్తంలో 12వ వార్డు (1045) తర్వాత రెండో అత్యధిక మెజారిటీ. 9వ వార్డులో యువత, మహిళలు పెద్ద ఎత్తున విజయ్ కుమార్ కు మద్దతు తెలిపారు. గత కొన్ని నెలలుగా వార్డులో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, ప్రజల్లో ఉండటమే ఈ భారీ విజయానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. విజయం అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ "నాకు ఇంత భారీ మెజారిటీ ఇచ్చిన 9వ వార్డు ప్రజలకు పాదాభివందనం. యువతకు ఉపాధి, వార్డు అభివృద్ధే నా లక్ష్యం. చైర్ పర్సన్ తో కలిసి మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా" అని అన్నారు. రెండు వార్డుల్లోనూ టీడీపీ జెండా రెపరెపలాడడంతో పట్టణంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

25 నెలల్లో 25 లక్షల కోట్ల పెట్టుబడితో రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం

సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించండి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ఓడి చెరువులో టిడిపి ప్రచార హోరు భారీగా తరలివచ్చిన టిడిపి టిడిపి శ్రేణులు





ఓబులదేవరచెరువు (నవంబర్4)సీమవార్త: గడచిన రెండున్నరేళ్ల కాలంలో ఇంతవరకు టిడిపి ప్రభుత్వం లో 25 నెలల్లోనే 25 లక్షల కోట్ల పెట్టుబడితో రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కొనియాడారు.మండల కేంద్రమైన ఓడి చెరువులో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు భారీ ప్రచార కార్యక్రమం చేపట్టారు.వేమారెడ్డి పల్లి నుంచి ఓడి చెరువు అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రచార ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాది మంది నాయకులు కార్యకర్తలు పలు వాహనాల్లో ర్యాలీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీమంత్రి రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ....శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పుట్టపర్తి కేంద్రంగా రూ.లక్ష కోట్ల పెట్టుబడితో భారీ విమాన పరికరాల తయారీ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఇక భవిష్యత్తులో ఓడి చెరువు,నల్లమాడ, ఆమడగూరు లకు అనుబంధంగా ఓ భారీ పరిశ్రమ కూడా రాబోతోందన్నారు. దీంతోపాటు ప్రస్తుతం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కు అందుబాటులోకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తెచ్చింది అన్నారు.రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించి ప్రస్తుత స్థానిక సంస్థల్లో భాగమైన జడ్పిటిసి, ఎంపిటిసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజ్యం వస్తే రాష్ట్రం నాశనం అవుతుందన్నారు. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలన్నా,రాష్ట్ర అభివృద్ధి మరింత సాధించాలన్నా టిడిపి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి సిరియాల ప్రసాద్ ఎంపీటీసీ అభ్యర్థులు ఓబుల్ రెడ్డి అంజినప్ప శ్రీనివాస్ రెడ్డితో పాటు మండలంలోని అన్ని స్థానాల ఎంపీటీసీ అభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పుట్టపర్తిలోని ఎనుములపల్లి 19వ వార్డులో టీడీపీ ప్రభంజనం

179 ఓట్ల భారీ మెజార్టీతో టి.జనార్ధన్ ఘన విజయం

వార్డు ప్రజలకు, కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ జనార్ధన్





పుట్టపర్తి, నవంబర్ 03 (సీమవార్త బ్యూరో) : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 19వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి టి.జనార్ధన్ ప్రభంజనం సృష్టించారు. తన సమీప ప్రత్యర్థిపై 179 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఫలితం వెలువడగానే వార్డులో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించి జనార్ధన్ కు అభినందనలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ టి.జనార్ధన్ మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన 19వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపునకు సహకరించిన కూటమి నాయకులకు, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తానని జనార్ధన్ స్పష్టం చేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరీ ముఖ్యంగా తాను రజక కుటుంబంలో పుట్టినందున గ్రామంలోని రజకుల చిరకాల కోరిక అయిన దోబీ ఘాట్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని, దోబీ ఘాట్ నిర్మాణాన్ని సాకారం చేస్తానని జనార్ధన్ ప్రకటించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని తెలిపారు.

తాడిపత్రి పురపాలక పీఠం టీడీపీ కైవసం

24,861 ఓట్ల భారీ మెజారిటీతో చైర్ పర్సన్ గా ఎర్రగుడి రేష్మా పర్వీన్ విజయం

6 రౌండ్ల కౌంటింగ్ లో - టీడీపీకి 41,261 ఓట్లతో 68.93 శాతం ఓటింగ్ - వైసీపీ 27 శాతం కే పరిమితం



తాడిపత్రి, నవంబర్ 3 సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం 2వ సాధారణ ఎన్నికలు - 2026 ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ చరిత్రాత్మక విజయం సాధించింది. పురపాలక చైర్ పర్సన్ పీఠానికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎర్రగుడి రేష్మా పర్వీన్ అఖండ మెజారిటీతో గెలుపొందారు. మంగళవారం జరిగిన కౌంటింగ్ లో మొత్తం 6 రౌండ్ల లెక్కింపు అనంతరం అధికారులు ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. మొత్తం 59,856 ఓట్లు పోలవగా, అందులో 58,872 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. 984 ఓట్లు చెల్లనివిగా, 492 ఓట్లు నోటాకు పడ్డాయి. రౌండ్ల వారీగా ఆధిక్యం: మొదటి రౌండ్ నుంచే టీడీపీ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ప్రతి రౌండ్ లోనూ వైసీపీపై 3 వేలకు పైగా లీడ్ ను కొనసాగించింది.- ఫస్ట్ రౌండ్: టీడీపీ 6855, వైసీపీ 2793 - సెకండ్ రౌండ్: టీడీపీ 6483, వైసీపీ 3048 - థర్డ్ రౌండ్: టీడీపీ 7170, వైసీపీ 2455 - ఫోర్త్ రౌండ్: టీడీపీ 6920, వైసీపీ 2729 - ఫిఫ్త్ రౌండ్: టీడీపీ 6984, వైసీపీ 2678 - సిక్త్ రౌండ్: టీడీపీ 6849, వైసీపీ 2697 టీడీపీ అభ్యర్థి ఎర్రగుడి రేష్మా పర్వీన్ కు 41,261 ఓట్లు (68.93%), వైఎస్సార్సీపీ అభ్యర్థి హీరాపురం ఫయాజ్ బాషాకు 16,400 ఓట్లు (27.40%) వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి 24,861 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించినట్లు మున్సిపల్ రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి అల్లాబకాష్ అన్వర్ కు 659 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఫిరాజ్ కు 60 ఓట్లు మాత్రమే రావడంతో వారి డిపాజిట్లు గల్లంతయ్యాయి. చెల్లుబాటు అయిన ఓట్లలో 6వ వంతు (9,812 ఓట్లు) రాని కారణంగా డిపాజిట్ కోల్పోయారు. ఈ విజయంతో తాడిపత్రి పురపాలక చరిత్రలో అత్యధిక మెజారిటీని రేష్మా పర్వీన్ సొంతం చేసుకున్నారు. ఫలితం అనంతరం టీడీపీ శ్రేణులు పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు.

నీలకంఠాపురం శాంతా జయరాం ఐ సెంటర్‌లో ఘనంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు

?18,409 మందికి నేత్ర వైద్య సేవలు -- 55% మంది పేదలకు ఉచిత వైద్యం



మడకశిర నవంబర్ 3 సీమ వార్త మండల పరిధిలోని నీలకంఠాపురంలోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ -- శాంతా జయరాం ఐ సెంటర్ మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా ఈ సెంటర్ విజయవంతంగా ఏడాది కాలాన్ని పూర్తి చేసుకుంది. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి కుటుంబ సభ్యురాలు డాక్టర్ శాంతా జయరాం హాజరయ్యారు.ఏడాది కాలంలో సాధించిన సేవలు వివరించారు.?ఈ సందర్భంగా ఐ సెంటర్ ప్రతినిధులు గడిచిన ఏడాది కాలంలో అందించిన వైద్య సేవల వివరాలను వెల్లడించారు: ?మొత్తం అవుట్ పేషెంట్లు ఓ పి డి 18,409 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ?ఉచిత సేవలు: సేవలు పొందిన వారిలో 55 శాతం మందికి నాన్-పేయింగ్ కేటగిరీ కింద పూర్తి ఉచితంగా నాణ్యమైన సేవలు అందించగా, 45 శాతం మందికి పేయింగ్ కేటగిరీలో వైద్యం అందించారు. ?కంటి ఆపరేషన్లు: 1,863 విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించారు. ?మొబైల్ వ్యాన్ సేవలు: ప్రత్యేక సంచార వాహనం ద్వారా 1,200 మందికి పైగా కంటి స్క్రీన్ పరీక్షలు చేశారు. ?విజన్ సెంటర్ల సేవలు: నూతనంగా ప్రారంభించిన లేపాక్షి విజన్ సెంటర్ ద్వారా 1,006 మందికి, సేవా మందిర్ విజన్ సెంటర్ ద్వారా 680 మందికి ఉచితంగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్) పూర్తి చేశారు. ?గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు శాంతా జయరాం ఐ సెంటర్ ఒక వరంగా మారిందని, భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరిన్ని సేవలు అందిస్తూ ముందడుగు వేయాలని హాజరైన ప్రముఖులు ఆకాంక్షించారు. హాజరైన ప్రముఖులు: ?ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో డాక్టర్ హరిత, నరేష్ రావు, వాసుబాబు, డాక్టర్ అక్షయ్ కె. హిరేమత్, డాక్టర్ సచిన్ హొనవాడ్, డాక్టర్ రవిశంకర్, మడకశిర మాజీ ఎమ్మెల్యే కె. సుధాకర్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సేవా మందిర్ విజన్ సెంటర్ దాత కె.టి. శ్రీధర్, లేపాక్షి విజన్ సెంటర్ దాత రాంప్రసాద్ లతో పాటు సెంటర్ వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల విజయానికి కృషి చేయండి



మడకశిర నవంబర్ 3 సీమ వార్త నియోజకవర్గం అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హరే సముద్రం పంచాయతీలోని గొల్లపల్లి, దొడ్డేపల్లి, హరిసముద్రం తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గుండుమల జయప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమని దానిలోని భాగంగానే జడ్పిటిసి గా పోటీ చేస్తున్న గుండుమల చంద్రప్ప, ఎంపీటీసీగా పోటీ చేస్తున్న అనితమ్మ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని దానిలోని భాగంగానే జెడ్పిటిసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప, ఎంపీటీసీ అభ్యర్థి అనితమ్మ కర్రీ అన్న ను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆటిజం చిన్నారుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు:

ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 3, (సీమవార్త): ఆటిజం సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన విద్య, శిక్షణ, సంరక్షణ అందించేందుకు ప్రొద్దుటూరులో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే సంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం ఐఈ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య ఎమ్మెల్యేను కలిసి ఆటిజం కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. చిన్నారులకు అందించాల్సిన ప్రత్యేక శిక్షణ, అవసరమైన సౌకర్యాల గురించి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సూచనల మేరకు కేంద్రం ఏర్పాటుకు అనువైన ప్రదేశం కోసం పలు పాఠశాలలను పరిశీలించారు. ఆటిజం చిన్నారులకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలతో కూడిన మంచి ప్రదేశాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల విజ్ఞప్తికి కమిషనర్ సానుకూల స్పందన



ప్రొద్దుటూరు, నవంబర్ 3, (సీమవార్త): విధుల నుంచి తొలగించిన తొమ్మిది మంది పారిశుధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో సీఐటీయూ నాయకులు సల్మాన్ తదితరులు కమిషనర్‌ను కలిసి కార్మికులకు మరో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ తరఫున కార్మికులందరూ ఐక్యంగా పనిచేస్తూ, ఇకపై విధుల్లో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, పారిశుధ్య నిర్వహణలో మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని సూచించి తొమ్మిది మందిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఇందుకు యూనియన్ నాయకులు కమిషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

19వ వార్డులో టీడీపీ హవా - బోసి అంజనమ్మకు 687 ఓట్ల భారీ మెజారిటీ



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం ఎన్నికల్లో 19వ వార్డులో తెలుగుదేశం పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. టీడీపీ అభ్యర్థి బోసి అంజనమ్మ తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ వార్డులో మొత్తం 1,381 ఓట్లు పోలవగా, అంజనమ్మ 1,017 ఓట్లు అంటే 73.6% ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి దాసన్నగారి చరిత 330 ఓట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ అభ్యర్థి దాసరి వినీతకు 34 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో 687 ఓట్ల భారీ మెజారిటీతో అంజనమ్మ విజయం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా అంజినమ్మ మాట్లాడుతూ ఈ విజయం వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అంజనమ్మ తెలిపారు. "19వ వార్డులో గతంలో ఉన్న సమస్యలైన డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలను చైర్ పర్సన్ రేష్మా పర్వీన్ సహకారంతో పరిష్కరిస్తా. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటా" అని ఆమె హామీ ఇచ్చారు. ఫలితం అనంతరం వార్డులో టీడీపీ కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి నవంబర్ 03 (సీమ వార్త) యాడికి మండల కేంద్ర కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మూలం చెన్నప్ప జ్ఞాపకార్థమై భార్య గౌరమ్మ, కొడుకు భాస్కర్, మనవడు చంద్ర, అన్నదానం ఏర్పాటు చేశారు. గత దినాలలో ఆశ్రమంలో మూలం చెన్నప్ప మరణించాడు. ఎవరు లేని ఒక అనాధ శవంలా ఉంటే ఫౌండర్ ప్రసాద్ గారే అంత్యక్రియల కార్యక్రమం జరిపించారు. అందులో భాగంగా చెన్నప్ప మనవడు చంద్ర దూర ప్రాంతంలో ఉండడం వల్ల తను రాలేకపోయానని, తన తాతయ్యను 14 ఏళ్లుగా ఆదరించిన అగాపే ఆశ్రమం ఫౌండర్ గారికి కృతజ్ఞతగా, అలాగే తన తాతయ్య జ్ఞాపకార్థమై అగాపే ఆశ్రమంలోని వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయించారు.

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే



యాడికి నవంబర్ 03 (సీమ వార్త) జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోజ్ ఆదేశాల మేరకు యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశాడే మీటింగ్ నందు ఆశా కార్యకర్తలకు కచ్చితంగా ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని తెలియజేయడం జరిగినది అలాగే గ్రామములలో ఎక్కువ జరాలు ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తెలియజేయాలని తెలపడం జరిగినది ఎక్కడైనా గ్రామంలో మంచినీటి పైపు లీకేజ్ అయినను దిబ్బలు ఉన్నచో ఏఎన్ఎం ద్వారా పంచాయతీ కార్యదర్శి కి చెప్పి అది త్వరగా సరిచేయాలని తెలియజేయడం జరిగినది అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే గురించి గ్రామం నందు ప్రజలకు దాని ఆవశ్యకత గురించి వివరించవలెనని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పి హెచ్ ఎన్ శోభకుమారి ఫిమేల్ సూపర్వైజర్ మేరీ విజయ్ కుమారి ఎం పి హెచ్ ఏ ఎఫ్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు

39వ వార్డులో టీడీపీ ప్రభంజనం

557 ఓట్ల భారీ మెజారిటీతో అఖిల ఘన విజయం



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం ఎన్నికల్లో 39వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అఖిల భారీ మెజారిటీతో సంచలన విజయం సాధించారు. ఈ వార్డులో మొత్తం 1,148 ఓట్లు పోలవగా, అఖిల 835 ఓట్లు సాధించారు. వైసీపీ అభ్యర్థి 278 ఓట్లకే పరిమితం కాగా, మిగిలిన 35 ఓట్లు ఇతరులకు, నోటాకు పడ్డాయి. దీంతో 557 ఓట్ల భారీ మెజారిటీతో అఖిల విజయం సొంతం చేసుకున్నారు. అఖిల (ఐ) – 835 ఓట్లు (72.7%)వైసీపీ అభ్యర్థి – 278 ఓట్లు మొత్తం పోల్ – 1148 మెజారిటీ – 557 ఈ భారీ మెజారిటీతో 39వ వార్డులో టీడీపీ తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. విజయం అనంతరం అఖిల మాట్లాడుతూ "నన్ను ఆదరించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటా. చైర్ పర్సన్ రేష్మా పర్వీన్ సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా" అని తెలిపారు.

పుట్టపర్తిలో మొత్తం 23 వార్డుల్లో టీడీపీ విజయభేరి

17వ వార్డులో 17 ఓట్ల మెజార్టీతో చింతా పద్మావతమ్మ ఘన విజయం

వార్డు ప్రజలకు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్

అభివృద్ధే లక్ష్యమన్న సీనియర్ టీడీపీ నేత చింతా దామోదర్





పుట్టపర్తి, నవంబర్ 03 (సీమవార్త బ్యూరో) : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి 17వ వార్డులో టీడీపీ ప్రభంజనం సృష్టించింది. టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి చింతా పద్మావతమ్మ తన సమీప ప్రత్యర్థిపై 17 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో గెలుపు ఖరారు కావడంతో ఎనుములపల్లిలో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ చింతా పద్మావతమ్మ మాట్లాడుతూ తనను గెలిపించిన 17వ వార్డు ప్రజలకు, తన గెలుపునకు సహకరించిన కూటమి నాయకులకు, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె కుమారుడు, సీనియర్ టీడీపీ నాయకులు చింతా దామోదర్ మాట్లాడుతూ ఎనుములపల్లి గ్రామ పెద్దగా, స్థానిక నాయకుల సహకారంతో ఎనుములపల్లిలోని 17, 19, 20 వార్డుల్లో టీడీపీని విజయపథంలో నడిపించడం సంతోషంగా ఉందని, మూడు వార్డుల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, తాగునీరు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఎనుములపల్లి అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయండి:

రోడ్డుషో లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



నల్లమాడ: నవంబర్03 (సీమ వార్త): కూటమి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని రోడ్డుషో చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి బస్టాండ్ కూడలిలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ.. అభివృద్ధికి పట్టం కట్టి, ఆర్థిక వ్యవస్థ ను బలపరిచే పార్టీకి ఓటువేసి దేశాన్ని కాపాడాలని, జడ్పీటీసీ అభ్యర్థి సరోజ బాయి,ఎంపీటీసీ అభ్యర్థి దాదిరెడ్డి అరుణ,అరుణబాయి ఎంపీటీసీ -1,ఎంపీటీసీ -2, ఎంపీటీసీ -3,ఎంపీపీ లను గెలిపించే భాద్యత మేపైన ఉన్నదన్నారు. వైస్సార్ పార్టీ హయాంలో అభివృద్ధి శున్యం, సంక్షేమ పథకాలకు గండి కొట్టి ఆర్థిక వ్యవస్థ ను భ్రష్టుపట్టించడం తో పాటు దేశాన్ని అప్పులపాలు చేసిన ఘనత వైస్సార్ పార్టీకే దక్కుతుందన్నారు. కావున అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం బస్టాండ్ కూడలి నుంచి వైస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలని ఈ సందర్భంగా వారు మండల ప్రజలను కోరుతూ నాయకులు,కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు.

మండల పరిషత్ లో...విజయలక్ష్మి కి బెర్త్ ఖాయం.

.... గౌని వారి పల్లెలో టిడిపి ఎంపిటిసి విజయలక్ష్మి వెంట జనమే జనం.

.... మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

.... పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్.



గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టిడిపి సీనియర్ నేత గోరంట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బోయ తిరుపాల్ భార్య విజయలక్ష్మి నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి జనం జేజేలు పలుకుతూ ఆమెకు మద్దతుగా నిలుస్తుండడంతో అత్యధిక మెజారిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గౌని వారి పల్లి గ్రామంలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి విజయలక్ష్మి భర్త తిరుపాల్ తో పాటు బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు రోహిత్ తదితరుల నేతృతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టడగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయ ప్రవేశం

""జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి సాతార్ల మంజునాథ్



ఓబులదేవరచెరువు (నవంబర్4)సీమవార్త: ఓబులదేవరచెరువు మండలంలోని : అట్టడగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తాను పూర్తి స్థాయి రాజకీయాల్లో పనిచేస్తానని జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి సాతార్ల మంజునాథ్ స్పష్టం చేశారు.మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక గ్రామాల సందర్శించాను.ఎన్నో సమస్యలను గుర్తించాను.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అధికార,ప్రతిపక్ష పార్టీలకు చెందిన వాళ్లకే దక్కుతున్నాయి. అర్హులైన పేదలు అందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీతంగా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఉన్నత విద్యను పూర్తి చేసుకొని పోటీ పరీక్షల్లో పాల్గొననున్న యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్ను ఉచితంగా అందిస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు,పారిశుద్ధ్యం, వీధిలైట్లు తదితర ప్రజల కనీస అవసరాల పరిష్కారాలకు అధిక ప్రధాన్యత ఇస్తామన్నారు.ప్రజలు అవకాశం ఇస్తే తాను ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.

ఆర్ జె రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ చైర్మన్

పుట్టపర్తి అభివృద్ధే లక్ష్యం.. ప్రజలకు అందుబాటులో ఉంటానన్న మేకల ఈశ్వర్



పుట్టపర్తి, నవంబర్ 03 (సీమవార్త బ్యూరో) : పుట్టపర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన అనంతరం నూతన మున్సిపల్ చైర్మన్ బోయ మేకల ఈశ్వర్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజల ఆశీర్వాదం, కూటమి శ్రేణుల కృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమైందని, తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై ఇరువురు ఆత్మీయంగా చర్చించారు. పుట్టపర్తి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈశ్వర్ తెలిపారు. ప్రజలిచ్చిన తీర్పును పుట్టపర్తి అభివృద్ధికి అంకితం చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తొట్ల గంగాధర్, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోండి

తాసిల్దారు వేణుగోపాల్



టి సుండుపల్లె నవంబర్ 3సీమ వార్త స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తాసిల్దార్ వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. సుండుపల్లి మండల వ్యాప్తంగా జరుగుతున్న జడ్పిటిసి, ఆరు ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమకు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కు మనందరి బాధ్యత, ఓటర్లను ఎవరైనా ప్రభావితం చేసినట్లు తమ దృష్టికి వస్తే సమాచారం అందించాలని కోరారు. ప్రతిచోట ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామన్నారు.

రూ. లక్షల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు

టి సుండుపల్లె నవంబర్ 3సీమ వార్త డిసిసి బ్యాంకులో నిధులు గోల్మాల్ జరిగినట్లు . రైతులు, సామాన్య ప్రజలు ఎంతో నమ్మకంతో దాచుకున్న నిధులు సుమారు లక్షల్లో (ఆరోపణ 50 లక్షల పైచిలుకు) దుర్వినియోగమైనట్లు ఓ వ్యక్తి జిల్లా డిసిసి బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రోజుల క్రితం తిమ్మసముద్రం డిసిసి బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయాలని కడప జిల్లా డీసీసీ బ్యాంకు సీఈవో రాజమణి తిమ్మసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అయితే ఆదేశాలు జారీ చేసిన ముందు నుండి హైదరాబాద్ లో వైద్యం పొందుతున్న అధ్యక్షుడు మూడు రోజుల క్రితం మృతి చెందారు. ఆయన మృతి చెందడంతో మేనేజింగ్ డైరెక్టర్ ను సస్పెండ్ చేయలేకపోయాము. కొత్త బాడీ ఏర్పాటు చేసిన వెంటనే సస్పెండ్ చేస్తామని తెలిపారు. అయితే తిమ్మసముద్రం బ్యాంకుకు ఇంచార్జ్ గా నయీమ్ (మహిళ) బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ తరుణంలో మంగళవారం ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో తాత్కాలికంగా సస్పెండ్ అయిన వ్యక్తికి సస్పెండ్ లెటర్ ఇవ్వకుండా బాధ్యతలు ఎలా నిర్వహిస్తారని స్థానికులు ప్రశ్నించినట్లు తెలిపారు.

ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం

బొమ్మనహాల్, నవంబర్ 3 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు చివరి రోజు ప్రచారాన్ని హోరెత్తించారు. దీంతో మండలంలోని గ్రామాల్లో ఎన్నికల సందడి తారాస్థాయికి చేరుకుంది. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ తమ గ్రామాల్లో చివరి రోజు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా అభ్యర్థులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఓటర్లకు వివరించారు.తాము గెలుపొందితే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. తమ పార్టీ విధానాలు, ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని తమ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఉత్సాహంగా పనిచేశారు. మరోవైపు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు.మొత్తానికి ప్రచార గడువు ముగియడంతో అభ్యర్థుల ప్రచార పర్వానికి తెరపడింది. ఇక ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 5న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనుండటంతో మండలవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కూటమి హవా

మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకున్న టిడిపి పరిశే సుధాకర్



ధర్మవరం రూరల్ నవంబర్ 3 సీమ వార్త : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో కూటమి నాయకులు సత్తా చాటారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపు లో ధర్మవరంలో వార్డు ఫలితాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పట్టణంలోని బిఎస్సార్ స్కూలు నందు అధికారులు నిర్వహించారు. పట్టణంలోని 48 వార్డులకు గాను తెలుగుదేశం పార్టీ 29, భారతీయ జనతా పార్టీ 07, జనసేన పార్టీ 04, వైఎస్ఆర్సిపి 07, స్వతంత్ర అభ్యర్థి 01 స్థానాలను కైవసం చేసుకున్నారు. మొత్తంగా 40 మున్సిపల్ వార్డులలో కూటమి నాయకులు గెలుపొందారు. ధర్మవరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నేత పరిశే సుధాకర్ 35935 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వైయస్సార్ సిపి పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన కాచర్ల ఆంజనేయులు కు 21053 ఓట్లు పోలయ్యాయి.టిడిపి అభ్యర్థి పరిశే సుధాకర్ ప్రత్యర్థి పై 14200 పై చిలుకు ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో రికార్డు మెజారిటీ

12వ వార్డులో 1045 ఓట్ల భారీ మెజారిటీతో మంగపట్నం లక్ష్మీదేవి ఘన విజయం



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం ఎన్నికల్లో 18 వార్డులకు గాను అత్యధిక మెజారిటీని 12వ వార్డు టీడీపీ అభ్యర్థి మంగపట్నం లక్ష్మీదేవి సొంతం చేసుకున్నారు. 12వ వార్డులో మొత్తం 1,471 ఓట్లు పోలవగా, లక్ష్మీదేవి 1,248 ఓట్లు సాధించి సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి గుడిసె రామలక్ష్మి (203 ఓట్లు) పై 1,045 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఇది 18 వార్డుల్లోనే అత్యధిక మెజారిటీ కావడం విశేషం. మంగపట్నం లక్ష్మీదేవి (టీడీపీ) – 1248 ఓట్ల, గుడిసె రామలక్ష్మి (వైస్సార్సీపీ) – 203 ఓట్ల, బత్తల లక్ష్మీదేవి (కాగ్రెస్) – 20 ఓట్లు, మెజారిటీ – 1045 అత్యధిక ఓట్లు (1248) సాధించిన అభ్యర్థిగా కూడా లక్ష్మీదేవి రికార్డు సృష్టించారు. ఫలితం అనంతరం వార్డులో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయంపై లక్ష్మీదేవి మాట్లాడుతూ "నన్ను ఆదరించిన 12వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటాను, వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను" అని తెలిపారు.

పులివెందుల ప్రాంత అభివృద్ధే మా ధ్యేయం

– బీటెక్ రవి,మారెడ్డి లతారెడ్డి



పులివెందుల నవంబర్ 3 (సీమ వార్త): పులివెందుల ప్రాంత అభివృద్ధి తమ లక్ష్యమని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పులివెందుల మాజీ జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి లో పేర్కొన్నారు. పులివెందుల మండల జడ్పీ టీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ కి మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ఎర్రబల్లె చెరువుకు నీటి అవసరం అత్యంత కీలకమని, కుప్పం ప్రాంతానికి వెళ్లే నీటిని గేట్లు ఎత్తి డైవర్ట్ చేసి ఎర్రబల్లె చెరువు నింపే బాధ్యతను తాము తీసుకున్నామని తెలిపారు. ?ఎలక్షన్లు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ప్రాంత అభివృద్ధి, చెరువులు నిండడం మరియు ప్రజల సంక్షేమం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతగా విన్నవించుకున్నా పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో కూటమి నాయకుల సహకారంతో చెరువుల నింపేందుకు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. స్థానిక రైతులు, ప్రజలు పార్టీలకంటే ప్రాంత అభివృద్ధి కోసం తమకు సహకరించాలని కోరుతూ, రాబోయే రోజుల్లోనూ ఈ ప్రాంతం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్మోహన్ రెడ్డి, ఈ కొత్తపల్లె ఎంపీటీసీ పుష్పనాథ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, యోగ నంద రెడ్డి, బాబు రెడ్డి, కూటమి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1వ వార్డులో టీడీపీ అభ్యర్థి ఉడుదాల ప్రభాకర్ విజయభేరి

570 ఓట్ల భారీ మెజారిటీతో కౌన్సిలర్ గా ఎన్నిక



గుంతకల్ నవంబర్ 3 సీమ వార్త : గుంతకల్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో టీడీపీ పార్టీ జెండా ఎగరవేసింది. పట్టణంలోని 1వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన ఉడుదాల ప్రభాకర్ 570 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో రౌండ్ రౌండ్ కి స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ తన ప్రత్యర్థి పై భారీ విజయాన్ని నమోదు చేసుకున్న ఉడుదాల ప్రభాకర్,ఎన్నికల ఫలితాలు విడుదలైన వెంటనే టీడీపీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రిటర్నింగ్ అధికారి చేతులమీదుగా ఉడుదాల ప్రభాకర్ గెలుపు పత్రాన్ని అందుకున్నారు. విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తూ ప్రజలకు మిఠాయిలు పంచి పెడుతూ సంబరాలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు.ఈ విజయానంతరం ఉడుదాల పెద్ద పెద్దన్న కుమారులు ఉడుదాల ఆంజనేయులు, ఉడుదాల మస్తానయ్య, ఉడుదాల ప్రభాకర్,మాట్లాడుతు మా గెలుపుకు సహకరించిన ఓటర్లకు, రాత్రింబవళ్లు శ్రమించిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఉన్న డ్రైనేజీ త్రాగునీరు రోడ్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, అభిమానులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తాడిపత్రి మున్సిపల్ ఎన్నికలలో అపూర్వ ఘటన

చిన్ననాటి మిత్రులు నేడు కౌన్సిలర్లు

టింకర్ సోదరుల సత్తా, గంగాధర్ జోష్ - మూడు వార్డుల్లో కూటమి జెండా - మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతామని వెల్లడి



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం ఎన్నికల్లో అపూర్వ ఘటన చోటు చేసుకుంది. చిన్ననాటి నుండి కలిసి పెరిగిన ముగ్గురు ప్రాణ మిత్రులు నేడు కౌన్సిలర్లుగా ఎన్నికై స్నేహానికి, రాజకీయానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. 23వ వార్డు - టింకర్ హబీబుల్లా (టీడీపీ) - 411 మెజారిటీ: 23వ వార్డులో టీడీపీ తరపున తొలిసారి బరిలోకి దిగిన టింకర్ హబీబుల్లా 411 ఓట్ల భారీ మెజారిటీతో ప్రత్యర్థిపై ఘన విజయం సాధించారు. యువత, మహిళలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. 24వ వార్డులో టీడీపీ అభ్యర్థి టింకర్ హుసేన్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు ప్రజలంతా ఏకమై ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయనకు ఉన్న పట్టుకు నిదర్శనం. టింకర్ సోదరులు ఇద్దరూ గెలవడంతో కుటుంబంలో సంబరాలు మిన్నంటాయి. 25వ వార్డులో ఎన్డీఏ కూటమి తరపున బీజేపీ నుంచి తొలిసారి పోటీ చేసిన గంగాధర్ 343 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి కాషాయ జెండా ఎగరవేశారు. దీంతో 23,24 టీడీపీ, 25 బీజేపీ కలిపి మూడు వార్డుల్లో ఎన్డీఏ క్లీన్ స్వీప్ చేసింది. విజయం అనంతరం ముగ్గురు మిత్రులు మాట్లాడుతూ "చిన్నప్పటి నుండి కలిసి పెరిగాం, నేడు ప్రజా సేవలో కూడా కలిసి ఉంటాం. గతంలో ఈ మూడు వార్డుల్లో డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలు ఉండేవి. చైర్ పర్సన్ రేష్మా పర్వీన్ సారథ్యంలో మా మూడు వార్డులను మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతాం. యువతకు ఉపాధి, మహిళలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం" అని తెలిపారు. తమను గెలిపించిన ప్రజలకు, చైర్ పర్సన్ రేష్మా పర్వీన్ కి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఫలితాలు రాగానే మూడు వార్డుల్లో అభిమానులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ముగ్గురు మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.

ఎనుములపల్లి ఎస్సీ కాలనీలో రెపరెపలాడిన టిడిపి జెండా

20వ వార్డులో 19 ఓట్ల మెజార్టీతో సాకే మనోజ ఘన విజయం

వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్, అభివృద్ధే లక్ష్యమన్న భర్త రాము





పుట్టపర్తి, నవంబర్ 03 (సీమవార్త బ్యూరో) : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు పూర్తిగా ఎనుములపల్లి ఎస్సీ కాలనీలో టీడీపీ ప్రభంజనం సృష్టించింది. టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి సాకే మనోజ తన సమీప ప్రత్యర్థిపై 19 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించి విజయభేరి మోగించారు. ఫలితం వెలువడగానే ఎనుములపల్లి ఎస్సీ కాలనీలో టీడీపీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి మనోజకు అభినందనలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ సాకే మనోజ మాట్లాడుతూ తనను గెలిపించిన 20వ వార్డు ఎస్సీ కాలనీ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపునకు సహకరించిన స్థానిక కూటమి నాయకులకు, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె భర్త రాము మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తామని, వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని స్పష్టం చేశారు.

నైతిక విజయం మాదే - వైసీపీ చైర్మన్ అభ్యర్థి ఫయాజ్ బాషా

16,400 ఓట్లతో బాధ్యత పెరిగింది, ఎన్నికలు సక్రమంగా జరిగితే తాడిపత్రి పీఠం వైసీపీదే



తాడిపత్రి, నవంబర్ 3, సీమ వార్త: తాడిపత్రి పురపాలక సంఘం ఎన్నికల్లో ఓటమి చెందినా నైతిక విజయం తమదేనని వైసీపీ చైర్మన్ అభ్యర్థి ఫయాజ్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. "తాడిపత్రి ప్రజలు మాపై నమ్మకం ఉంచి 16,400 ఓట్లు వేశారు. ఈ ఓట్లు మాపై బాధ్యతను మరింత పెంచాయి. అధికార బలం, అప్రజాస్వామిక విధానాల మధ్య కూడా మాకు ఇంత మద్దతు రావడం మా నైతిక విజయమే" అని అన్నారు. ఎన్నికలు సక్రమంగా జరిగితే ఫలితం వేరేలా ఉండేది: "ఎన్నికలు పూర్తి స్థాయిలో సక్రమంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగి ఉంటే తాడిపత్రి మున్సిపల్ పీఠం ఖచ్చితంగా వైసీపీదే అయ్యేది. అనేక వార్డుల్లో అక్రమాలు జరిగాయి. అయినా ప్రజా తీర్పును మేము గౌరవిస్తాం" అని ఫయాజ్ బాషా వ్యాఖ్యానించారు. తాడిపత్రిలో టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మా పర్వీన్ 24,800 పైగా ఓట్ల మెజారిటీతో గెలిచినప్పటికీ, వైసీపీకి వచ్చిన 16,400 ఓట్లు తమ పార్టీకి ఇప్పటికీ బలమైన పునాది ఉందని నిరూపిస్తున్నాయని ఆయన అన్నారు. "వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు. ఓటమి తాత్కాలికమే. ప్రజా సమస్యలపై రానున్న రోజుల్లో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తాం. ప్రజల గొంతుకగా నిలబడతాం" అని ఫయాజ్ బాషా భరోసా ఇచ్చారు.

బాలయ్య చేసిన అభివృద్ధి నా నా గెలుపుకు మెట్లు..

పురం చైర్మన్గా గెలుపొందిన పిఎస్ మంజునాథ్.



హిందూపురం: నవంబర్ 3 సీమ వార్త. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అభివృద్ధే నా గెలుపు టిడిపి మున్సిపల్ చైర్మన్ పిఎస్ మంజునాథ్ అన్నారు. హిందూపురం మున్సిపల్ టిడిపి చైర్మన్ అభ్యర్థి మంజునాథ్ 20వేల 960 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇందులో మంజు నాథ్ కు మొత్తం 52524 ఓట్లు, వైఎస్ఆర్సిపి అభ్యర్థి షాజియాకు 31,564 మొత్తం ఓట్లు లభించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన టిడిపి అభ్యర్థి మంజునాథ మాట్లాడుతూ హిందూపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన అభివృద్ధి నన్ను నా గెలుపు అంటూ వర్షం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఎమ్మెల్యే బాలకృష్ణ దంపతులు నా గెలుపు కోసం పట్టణంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొని నా గెలుపుకు కృషి చేయడం చాలా కృతజ్ఞతలు అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కాలుకు గాయమైన నా గెలుపు కోసం హిందూపురంలో వార్డుల్లో ప్రచారం చేయడం తాను మరువలేనిదిని ఎమ్మెల్యేకు పూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే పట్టణంలో అన్ని వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎంతో శ్రమించారని వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞత కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజలు నాపై పెట్టిన నమ్మకశీ తో అందించిన ఈ గెలుపు నాకు మరింత బాధ్యత పెరిగిందని, పట్టణ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే బాలకృష్ణ ల సహకారంతో



ఆదర్శవంతంగా కృషి చేస్తానన్నారు. కౌన్సిలర్లు అందరితో సమన్వయం చేసుకుంటూ అధికారుల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.

చైర్మన్ తో సహా 23వార్డులు టీడీపీ కైవసం.







పెనుకొండ నవంబర్ 3 సీమవార్త. కూటమి చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర తన సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో విజయం సాదించారు.పెనుకొండ మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో 23 టీడీపీ కైవసమ్ చేసుకుంది. వైస్సార్సీపీ అభ్యర్థులు టీడీపీ అభ్యర్థులకు ఏ మాత్రం పోటీ ఇవ్వలేక పోయారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర ఏకంగా 6353 ఓట్లతో అందరి అంచనాలు తలకిందులు చేసాడు. మూడు రౌండ్లుగా లెక్కించగా ప్రతి రౌండ్లో ఆదిక్యత సాధించారు. 23 వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు గెలిచిన కౌన్సిలర్లు వివరాలు ఇలా వున్నాయి. కౌన్సిలర్లు వీరే. 1 టీడీపీ హనుమంత్,2 టీడీపీ గిరి,3 టీడీపీ కొమ్ము వెంకటేష్,4 టీడీపీ హరి,5 బీజేపీ మూర్తి,6 టీడీపీ షౌకత్,7 టీడీపీ దాదు షేరింతాజ్,8 టీడీపీ బర్కత్,9 టీడీపీ షాబిరా బాను,10 టీడీపీ బోయ నాగలక్ష్మమ్మ 11 టీడీపీ హుజూరుల్లా ఖాన్ 12 టీడీపీ నరేంద్ర హేమలత 13 జనసేన శబరిష్ సాహితి 14 టీడీపీ రమణమ్మ,15 టీడీపీ హేమావతి,16 టీడీపీ షామి ఉల్లా,17 టీడీపీ బాబుల్ రెడ్డి,18 టీడీపీ రంజిత్ రెడ్డి,19 టీడీపీ వడ్డి నిర్మల,20 టీడీపీ ప్రమీల రవి,21 టీడీపీ రామలింగ,22 టీడీపీ చంద్రకాంతమ్మ,23 టీడీపీ సుకన్య...

"పాలెం" వెంట పల్లె జనం.



....పాలెం సుధాకర్ చొరవతో టీడీపీలోకి 20 కుటుంబాలు!

...పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

నల్లచెరువు: నవంబర్ 3 సిమ వార్త. స్థానిక ఎన్నికల ప్రచార వేళ నల్లచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీకి మద్దతు పెరుగుతోంది. గత నాలుగు రోజులుగా సాగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలానికి చెందిన రియల్ ఎస్టేట్ బిల్డర్ పాలెం సుధాకర్ తన సొంత వనరులు, శ్రమను వెచ్చిస్తూ పార్టీ విజయమే లక్ష్యంగా చురుకుగా పనిచేశారు. ఈ క్రమంలో ఆయన చేసిన ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని గాజెఖాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.మంగళవారం ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పాలెం సుధాకర్‌తో పాటు ఖాదర్ బాషా ఈ కుటుంబాలు టీడీపీలో చేరేందుకు కీలకంగా కృషి చేశారు. పార్టీ పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ గ్రామస్థులను సమన్వయం చేసి, వారిని తెలుగుదేశం పార్టీ వైపు తీసుకురావడంలో పాలెం సుధాకర్ ప్రత్యేక చొరవ చూపారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల వేళ ఒకవైపు పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ప్రచారంలో దూసుకెళ్తుండగా, మరోవైపు పాలెం సుధాకర్ వంటి నాయకులు క్షేత్రస్థాయిలో చేస్తున్న ప్రయత్నాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి.ఎన్నికల ప్రచారం చివరి రోజున గాజెఖాన్ పల్లి నుంచి సుమారు 20 కుటుంబాలు టీడీపీలో చేరడం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం వ్యక్తిగతంగా శ్రమిస్తూ, గ్రామస్థులను సమన్వయం చేసి ఈ చేరికలకు కృషి చేసిన పాలెం సుధాకర్, ఖాదర్ బాషాల పాత్రను పార్టీ శ్రేణులు అభినందించాయి.





గోరంట్ల 3 వ టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మ గెలుపుకై కూటమి కృషి.

.... టిడిపి నేత ఈశ్వర ఆధ్వర్యంలో పరిశీలకులు నిమ్మల శ్రీధర్ నేతృతంలో ఇంటింటి ప్రచారం.

గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త గోరంట్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జాల అలివేలమ్మ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామంటూ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు కూటమి నాయకులు. టిడిపి అభ్యర్థి అలివేలమ్మ భర్త ఈశ్వర ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లులు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జనసేన పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీ, హరిజనవాడ, ఎండల బండ వీధి తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారానికి ప్రజాదరణ లభిస్తుంది. ఎన్నికల ప్రచార శైలిని ఆ ప్రాంత పరిశీలకులు నిమ్మల శ్రీధర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు రమణ, శంకరప్ప, మేకల జయరాం, మాజీ వార్డ్ మెంబర్ నిమ్మల



కృష్ణమూర్తి, డీలర్ రమేష్, మల్లేష్, దాదు, ఈశ్వర, డీలర్ త్యాగరాజు, కడప రామాంజి, కురుబ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దుర్గం పై ఎగిరిన "పచ్చ" జెండా..!!

-మొదటిపేజీ తరువాయి

కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమన్నారు.ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ పట్టణ అభివృద్ధికి మరింత బాధ్యతతో కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి గొడవలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడం సంతోష కరమన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన ప్రజలు, అధికారులు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తామని స్పష్టం చేశారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు జడ్పీటీసీ స్థానాలు, 64 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తారని తెలిపారు. కంబదూరు జడ్పీటీసీ స్థానంలో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేముల శారద విజయం సాధించినా, పవన్ కళ్యాణ్‌తో చర్చించి ఆ విజయాన్ని జనసేన ఖాతాలోనే చేరేలా చూస్తామని పేర్కొన్నారు. టెంకాయ గుర్తుపై వేముల శారదను గెలిపించి ఆ విజయాన్ని పవన్ కళ్యాణ్‌కు కానుకగా అందిస్తామని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కని విధంగా ప్రజలే తీర్పు ఇస్తారని అన్నారు. ఎన్నికల సమయంలో మీడియా ప్రతినిధులు ఎంతో శ్రమించి వార్తలను ప్రజలకు చేరవేశారని ఎమ్మెల్యే కొనియాడారు. పాత్రికేయుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బడిలో మద్యం తాగుతూ పట్టుబడ్డ హెడ్‌మాస్టర్

ఆసిఫాబాద్ : తిర్యాణి మండలం గంభీరావుపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ మద్యం సేవించి స్కూలుకు వస్తున్నాడని విద్యార్థులు ఆరోపించారు. స్పందించిన గ్రామస్థులు, తల్లిదండ్రులు హెడ్‌మాస్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తరువాత స్కూల్ లో జరిగే తతంగం గురించి ఎంఈవోకు ఫిర్యాదు చేసారు.

మియాపూర్ 550 ఎకరాల

ప్రభుత్వ భూములను కాపాడాలి:

వామపక్ష పార్టీల డిమాండ్

స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్‌లలో సీపీఐ(ఎమ్), సీపీఐ(ఎమ్-ఎమ్) మరియు ఎంసీపీఐ(యు) నాయకుల విస్తృత పర్యటన.. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100 మరియు 101 లో ఉన్న 550 ఎకరాల అత్యంత ఖరీదైన భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) చారిత్రాత్మక తీర్పునిచ్చిన నేపథ్యంలో, ఈ భూములపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. భూ పరిధిలో ఉన్న పేదల నివాస ప్రాంతాలైన స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ ప్రజలను పరామర్శించేందుకు, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకత్వం మరియు ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గం పర్యటించాయి.

పట్టభద్రులారా.. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అర్హులైన పట్టభద్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఓటు నమోదు చేసుకున్నప్పుడే ప్రశ్నించే హక్కుకు సార్థకత:

కారేపల్లి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల మాజీ సీనియర్ జర్నలిస్టు అజ్మీరా వీరన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు పట్ల విద్యావంతులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళనకరమన్నారు.మండల పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంలో చాలామంది ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం విద్యావంతుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.ఓటు హక్కును నమోదు చేసుకోకుండా ఎన్నికల సమయంలో నాయకులను ప్రశ్నించడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని, ప్రజాస్వామ్యంలో తమ భాగస్వామ్యాన్ని చాటుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు కావడం ప్రతి పట్టభద్రుడి బాధ్యత అని అన్నారు. విద్యావంతులు రాజకీయ వ్యవస్థలో చురుకైన పాత్ర పోషించినప్పుడే ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సమర్థవంతమైన నాయకత్వం బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.కావున మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని అజ్మీరా వీరన్న విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల గొంతుక బలంగా వినిపించాలంటే ప్రతి అర్హుడి ఓటు కీలకమని ఆయన పేర్కొన్నారు.

ప్రజల ఇబ్బందుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

భూపతిరాయుని చెరువు కట్టకు కొత్త రూపు.. పిచ్చిమొక్కల తొలగింపు

సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ చొరవతో పారిశుద్ధ్య పనులు

కారేపల్లి : గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే లక్ష్యంగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ముందుకు సాగుతున్నారు. గ్రామ అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు.గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిరాయుని చెరువు కట్టపై రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి, చెరువు కట్టపై పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందిస్తూ చెరువు కట్టపై పిచ్చిమొక్కలు తొలగించడంపై గ్రామస్తులు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ చొరవను అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆరు తడి పంటలు మాత్రమే వేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్.

కమాన్ పూర్ : రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని పెద్దపెల్లి జిల్లా వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ అన్నారు. గుండారం గ్రామంలోని రైతు వేదికలో గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులచే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షాలు కురియక డ్యాములు నిండగా పోవడంతో సాగునీరుకు ఆటంకం ఏర్పడనున్నదాని అన్నారు. రబీ సీజన్ లో ప్రతి రైతు ఆడుతాది పంటలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి కంది పెసరు మక్కా వంటి విత్తనాలు వేయాలని కోరారు. అలాగే ఏపీఎంఏ అసోసియేషన్ ఆఫ్ ఫెస్టిసైడ్స్ మ్యానుఫ్యాక్చర్ తెలంగాణ ప్రతినిధి జి అశోక్ కుమార్ టాటా ర్యాలీస్ మాట్లాడుతూ పురుగుల మందుల పిచికారి సమయంలో రైతు సోదరులు పాటించవలసిన పద్ధతులను పురుగుమందుల తీవ్రతను తెలియజేసే గుర్తులపై అవగాహన కల్పించారు. అదే విధంగా వ్యవసాయ సంచాలకులు అంజలి మాట్లాడుతూ నేల సారాన్ని కాపాడుకోవాలని వరి కోసిన తర్వాత నిప్పు పెట్టకూడదని అన్నారు. ఈ సమావేశంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ క్రమశిక్షణకు కట్టుబడ్డ... సీనప్పల్లి రవి ఇంటికి అబ్జర్వర్.

.... త్యాగానికి రవినే నిదర్శనం అంటూ.... అబ్జర్వర్ నరసింహారావు అభినందనలు.

..... పాల్గొన్న....రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, తిరుపాల్,ఉత్తమ రెడ్డి,





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక జిల్లా పరిషత్ ఎన్నికల్లో గోరంట్ల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆఖరి నిమిషం వరకు గౌలివారిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు , వడ్డెర సంఘ నేత శీనప్పల్లి రవి మోహన్ బరిలో నేనే అభ్యర్థిని అనే విధంగా ఖరారై ఆఖరి నిమిషంలో ఆస్థానాన్ని అధిష్టానం జనసేనకు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే కూటమిలో భాగంగా అధిష్టానం ఆదేశాలను ధిక్కరించలేమని మంత్రి సవితమ్మ పోటీకి సిద్ధమైన రవి మోహన్ ను సద్ది చెప్పిన సంఘటన సైతం చోటుచేసుకుంది. అయితే అలాంటి సందర్భంలో దాదాపుగా చాలామంది మనస్థాపానికి లోనై రెబల్గా పోటీ చేసేందుకు సిద్ధపడతారు. ఆతరణంలో పార్టీ క్రమశిక్షణ తప్పకుండా గీత దాటి వెళ్లకుండా రాజీ పడిన నేపథ్యంలో మంగళవారం పెనుగొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గంగిశెట్టి నరసింహారావు రవి మోహన్ ను అభినందించేందుకు ఏకంగా మారుమూల ప్రాంతమైన శీనప్పల్లి లోని రవి ఇంటికెళ్లి అభినందించడం విశేషం. పార్టీ క్రమశిక్షణ లోబడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అలాంటి వారికి భవిష్యత్తులో ఎన్నో సువర్ణ అవకాశాలు లభిస్తాయని నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అబ్జర్వర్ నరసింహారావు రవికి సూచించారు.ఈ కార్యక్రమంలో హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, టిడిపి నాయకులు వడ్డెర సంఘ నేతలు పాల్గొన్నారు.

రాయల్ కోట లో... త్రివేంద్రాభిషేకం..!!

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలకు జై కొట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలను ఆకట్టుకున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలిపించారని మంత్రి సవిత తెలిపారు.

పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తాం...

పెనుకొండ మున్సిపాల్టీలో 23 వార్డులతో పాటు చైర్మన్ అభ్యర్థిని ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం గెలుచుకుందని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. పెనుకొండ ప్రజల ఆదరాభిమానాలతో క్లీన్ స్వీప్ చేశామన్నారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల మాదిరిగా క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు మంత్రి ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ నియోజక వర్గ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేపట్టామన్ని, ప్రజలు అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తూ... పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

గెలిచిన అభ్యర్థులకు సత్కారం

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి, వార్డు కౌన్సిలర్లతో ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తిని, వార్డు కౌన్సిలర్లను అభినందిస్తూ మంత్రి సవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

పరిటాల ఇలాఖా లో జన జాతర..!!

-మొదటిపేజీ తరువాయి

శిరీష, పేరూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి వడ్డే లక్ష్మీదేవి గార్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి పంచాయతీ పరిధిలోని సిండికేట్ నగర్ లో వెలసిన శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సిండికేట్ నగర్, కామారుపల్లి, పాపంపేట, ఆకుతోటపల్లి, కందుకూరు గ్రామాలలో ముగింపు ప్రచారం హోరెత్తింది. ఆయా గ్రామాల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎం.మాధవి, రాచానపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి రమ్య, రాచానపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి నల్లమ్మ, కామారుపల్లి ఎంపిటిసి అభ్యర్థి బోయ యల్లప్ప, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-4 (జనసేన) అభ్యర్థి రాపా రాధ, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-5 (బీజేపీ) అభ్యర్థి చైతన్య కిషోర్, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-6 అభ్యర్థి కుమ్మరి రామాంజనేయులు, ఏ.నారాయణపురం ఎంపీటీసీ-7 అభ్యర్థి రావూరి శ్రీలేఖ, ఆకుతోటపల్లి ఎంపీటీసీ-1 అభ్యర్థి ఈడిగ మేకల వెంకట చలపతి, కందుకూరు ఎంపీటీసీ-2 అభ్యర్థి బండారు సుబ్బమ్మ గార్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని సునీత పిలుపునిచ్చారు. అలాగే ఇప్పటికే ఏకగ్రీవమైన ఆకుతోటపల్లి ఎంపీటీసీ-2 అభ్యర్థి పోలా వీణాప్రియ, కందుకూరు ఎంపీటీసీ-1 అభ్యర్థి ఓబిలేసుల పరిధిలోని ఓటర్లంతా జడ్పీటీసీ అభ్యర్థి మాధవి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కామారుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చిన్నంపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు ముఖ్య వైసిపి కార్యకర్తలు వైసిపిని వీడి, ఎమ్మెల్యే సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వైసిపి అడ్డగోలు విమర్శలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మొత్తం అభివృద్ధి చేసి చూపించామని స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఇండస్ట్రియల్ పార్కులు, విలేజ్ క్లినిక్‌ల నిర్మాణంతో పల్లెల రూపురేఖలు మార్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేర్చామని వివరించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని సర్వనాశనం చేసి, రూపాయి అభివృద్ధి చేయని వైసిపి నాయకులు ఈరోజు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అడ్డగోలుగా, అసత్య విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి మరోసారి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

రాజన్న ఆశయాలు జగనన్నతోనే సాధ్యం.

....జగనన్న సంక్షేమాలు రావాలంటే... ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలి.

.... మందలపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణికి మద్దతుగా ముమ్మర ప్రచారం.

.... వైసీపీ నేత గిరిధర్ రెడ్డి, ముసలి రెడ్డి, శశికాంత్ రెడ్డి, ఎంసీ నరసింహులు, రాజారెడ్డి, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

...పాల్గొన్న... జడ్పిటిసి అభ్యర్థి అరిఫా, మాజీ జెడ్పిటిసి పాలే జయరాం నాయక్.



గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త స్థానిక సార్వత్రిక ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా మందలపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కృష్ణవేణి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజాదరణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి భర్త గిరిధర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ముసలిరెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, శశికాంత్ రెడ్డి, ఎంసీ నరసింహులు, రాజారెడ్డి, రవీందర్ రెడ్డ తదితరుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మంగళపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా వైసీపీ మండల జడ్పిటిసి అభ్యర్థి ఆరిఫా అక్కడ చేరుకొని ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకున్నారు.ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ లభిస్తుందని పార్టీ శ్రేణులు భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, కరావులపల్లి శంకర్ రెడ్డి, మందలపల్లి నరసింహులు, వెంకట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోట నుంచి... పరిషత్ కు లక్ష్మీదేవి ని పంపుతాం.

.... కమ్మవారిపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి గెలుపే లక్ష్యంగా ప్రచారం.

.... ప్రచారంలో పాల్గొన్న పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ నరసింహారావు.

... మాది సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, నరేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త గోరంట్ల మండలంలోని కోట కమ్మవారి పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆ ఎంపీటీసీ పరిధిలోని ఎర్రయ్య గారి పల్లి, చుండూరు వాండ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెనుగొండ నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ నేపథ్యంలో కమ్మవారిపల్లి ఎంపీటీసీ పరిశీలకులు నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పార్టీ మండల నాయకులు పచ్చ అశోక్, చుండూరు నరేంద్ర రాయల్,కురుబ మహేంద్ర, కమ్మవారి పల్లి పట్టాభి, శేఖర్ తదితరుల నిమిత్తంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల వివరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలు, చిన్న రాయల్, ఎముకలబుట్లపల్లి శ్రీనివాసులు, కుమార్, డ్రైవర్ బాలు, మాజీ వార్డ్ మెంబర్ మహేంద్ర, చాకలి శ్రీనివాసులు, అభి తదితరులు పాల్గొన్నారు.

మందలపల్లి నుంచి మండల పరిషత్ కు సావిత్రమ్మ.

... కరావులపల్లి లో టిడిపి సీనియర్ నేత కన్నా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.





గోరంట్ల నవంబర్ 3 సీమ వార్త గోరంట్ల మండలంలోని మండల పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి సావిత్రమ్మ మనకు సరైన వ్యక్తి అంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు స్థానిక పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి భర్త పార్టీ సీనియర్ నాయకులు డీలర్ కన్నా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కరావులపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం మాజీ వైస్ ఎంపీపీ చింతా భాస్కర్ రెడ్డి, మందలపల్లి ప్రభాకర, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జగదీష్ నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి జనసేన అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గెలిస్తేనే అభివృద్ధి మరింత వేగం అవుతుందని ఓట్ల కోసం మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోకూడదని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరావులపల్లి కొండా రెడ్డి,కేశవరెడ్డి, జనార్దన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఖాజాపురం కృష్ణ, డీలర్ సీనా నాయక్, రామస్వామి నాయక్, కిరణ్ నాయక్, వెంకట్ రెడ్డి, చంద్ర, వెంకటరాముడు, నాగరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో రూ.1,778.51 కోట్ల వ్యవసాయ రుణాల పునర్వ్యవస్థీకరణ

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లాలో రూ.1,778 కోట్లకు పైగా వ్యవసాయ రుణాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు జిల్లాలో కరువు ప్రభావిత మండలాల వారీగా పంట నష్టాల తీవ్రత గుర్తింపు గ్రామాల వారీగా రుణ పునర్వ్యవస్థీకరణకు అర్హులైన రైతుల గుర్తింపు అర్హులైన రైతులకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం జిల్లాలో కరువు పరిస్థితులపై బ్యాంకు అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. తీవ్ర కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతులకు 12 నెలల రుణ మారటోరియం తీవ్ర కరువు మండలాల్లో రుణ చెల్లింపు గడువు గరిష్ఠంగా 60 నెలలకు పొడిగింపు, పాక్షిక కరువు మండలాల్లో రుణ చెల్లింపు గడువు 36 నెలల వరకు పొడిగింపు వుంటుందని అన్నారు. . స్వల్పకాలిక పంట రుణాలను వడ్డీతో సహా మధ్యకాలిక రుణాలుగా మార్చే అవకాశం వుంటుందని అన్నారు. జిల్లాలో 65,893 మంది రైతులకు రూ.1,125.10 కోట్ల పంట రుణాల మంజూరు, మరో 27,297 మంది రైతులకు రూ.653.41 కోట్ల వ్యవసాయ కాలపరిమితి రుణాలు. అర్హులైన రైతులందరికీ రుణ పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలు అందించాలని కలెక్టర్ అన్నారు తదుపరి పంటల సాగుకు